


ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# బీఆర్ఎస్ పాలనలోనే ప్రగతి

- ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- గిరిజన తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలో ఎన్నికల ప్రచారం



ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 6 : బీఆర్ఎస్ పాలనలోనే ప్రగతి సాధ్యమని, జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ దీవించి పంపిన తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండా, కూటిగల్, హనుమతండా, దుబ్బతండా, కొండాపూర్, బెక్కల్, బైరాన్‌పల్లి గ్రామాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములుతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఉదయం 9గంటలకు కూటి గల్ సమ్మక్క-సారలమ్మలను పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించు కొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి రెడ్యానాయక్‌తండాకు వెళ్లిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గిరిజనులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అక్కడి సమస్యలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సావధానంగా విని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ ఢంకాను మోగిస్తుందన్నారు. కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సిద్దిపేట మాదిరిగా జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. జనగామలో అభివృద్ధికి రూ.60కోట్ల నిధులు ఇచ్చి సీఎం కేసీఆర్ తనను జనగామకు పంపినట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలు అంటూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కాలని చూస్తుందన్నారు. సంక్షేమ పథకాలపై అగ్రస్ పాట పాడుతున్న కాంగ్రెస్ కావాలో.. అమలు చేస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. గోదావరి జలాలతో తెలంగాణలోని ఇంచుఇంచును తడిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మా తండాలలో మా రాజ్యం కావాలని 60ఏండ్లుగా గిరిజనులు పోరాడిన అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 35వందల గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి, 30వేల మంది గిరిజనులను ప్రజాప్రతినిధులుగా చేసి వారిలో రాజకీయ చైతన్యాన్ని నింపినట్లు తెలిపారు.

**రూ.72కోట్లతో కూటిగల్ నల్ల చెరువు అభివృద్ధి..**

రూ.72కోట్లతో కూటిగల్ నల్ల చెరువును అభివృద్ధి చేసి, గోదావరి జలాలతో చెరువును నింపి రైతాంగానికి సాగునీరందించనున్నట్లు పల్లా తెలిపారు. బైరాన్‌పల్లి, కూటిగల్ చరిత్రకు తగ్గట్టుగా ఆయా గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు. బైరాన్‌పల్లి బురుజును తన సొంత ఖర్చులతో పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన తండాల్లో అంతర్గత రోడ్లు, బీటీ రోడ్లు, వాటర్ ట్యాంకులు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కొండాపూర్ గట్టు మల్లన్న, బెక్కల్ రామలింగేశ్వర ఆలయాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కొండాపూర్‌లో తన సొంత ఖర్చులతో దుర్గమ్మ ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం నెల రోజులలోపే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయనుందన్నారు.

కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, వరంగల్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దల పద్మానర్సింగరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మీసాగర్, వంగ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచులు శివలాల్, దోమ బాలమణిబాలకృష్ణ, జాటోత్ రేణుకాభిలాల్, లకావత్ సుజాతాశ్రీనివాస్, బాదావత్ రేఖాశ్రీనివాస్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండి చంద్రయ్య, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర అరుణ, బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు బడుగు సాయిలు, మాజీ జడ్పీటీసీలు నాచగోని పద్మావెంకట్‌గౌడ్, పేరం భిక్షపతి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు తాడెం శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, నాయకులు దుబ్బుడు వేణుగోపాల్‌రెడ్డి, పుట్ట వెంకట్రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి కుమ్మరి సంఘం మద్దతు లేదు

**సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి**



సమావేశంలో మాట్లాడుతున్న ఏనుగుతల యాదగిరి

జనగామ చౌరస్తా, నవంబర్ 6 : బీజేపీ అభ్యర్థికి జనగామ నియోజకవర్గంలో తెలంగాణ కుమ్మర సంఘం మద్దతు ఇవ్వలేదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో నియోజకవర్గ కుమ్మర సంఘం నాయకులతో కలిసి యాదగిరి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుమ్మర సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ 1355/07 ఏ రాజకీయ పార్టీకి అనుబంధ సంస్థ కాదన్నారు. నియోజకవర్గంలో 20వేల కుమ్మర కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు. కుమ్మర సంక్షేమం కోసం పనిచేస్తూ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి అవకాశం కల్పించే పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. తమ సంఘంలోని కొందరు చిల్లర డబ్బులకు ఆశపడి బీఆర్ఎస్ కార్యకర్తగా ఉంటూనే బీజేపీకి మద్దతు ఇస్తామని కులాన్ని తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు యాదగిరి తెలిపారు. సమావేశంలో కుమ్మర సంఘం జిల్లా నాయకులు వంగపల్లి సత్యం, కుమార్, గాగిలాపురం రవికుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు అనంతారం సుధాకర్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రహణ మొర్రి పరీక్షలు

జనగామ చౌరస్తా, నవంబర్ 6 : జనగామ జిల్లా విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని భవిత సెంటర్‌లో జిల్లాలో మూడు నుంచి 19ఏళ్లలోపు వయసున్న విద్యార్థులకు గ్రహణ మొర్రి, గ్రహణ శూల పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 12మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో కే రాము తెలిపారు. వీరిలో పది మందికి త్వరలో హైదరాబాద్ బసవతారకం ఆసుపత్రిలో ఉచిత ఆపరేషన్ చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి బీ నరసింహారావు, బసవతారకం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ డీ ముకుంద రెడ్డి, డాక్టర్ జోషి, ఐఈఆర్పీలు విజేందర్, మల్లికార్జున్, నీరజ, శోభారాణి, రాము తులసి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'ఓటు హక్కును వినియోగించుకోవాలి'

జనగామ చౌరస్తా, నవంబర్ 6 : ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని జనగామ అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీతేజ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ధర్మకంచ ఏరియాతోపాటు పలు కాలనీల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీతేజ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పటిష్టపర్చేందుకు ఓటు వేయాలని కోరారు. సామాజిక ఆరోగ్య అధికారి రెహమాన్, సిబ్బంది లావణ్య, నీలిమ, ఉపేంద్ర, అనిత, స్వప్న, మంగ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

## అరుణాచలం, శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

జనగామ చౌరస్తా, నవంబర్ 6 : టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో నవంబర్ 27న తమిళనాడులో జరిగే అరుణాచలంగిరి ప్రదక్షిణకు భక్తుల సౌకర్యార్థం జనగామ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎం వీ జ్యోత్స్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సులు జనగామ నుంచి బయలుదేరి ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం శ్రీ విఘ్నేశ్వరుడి దర్శనం, నెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, తర్వాత అరుణాచలం చేరుకొని గిరి ప్రదక్షిణ అనంతరం అక్కడి నుంచి జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనంతో ముగుస్తుందని డీఎం జ్యోత్స్న పేర్కొన్నారు. ఈ టూర్ ప్యాకేజీ టికెట్ ధర పెద్దలు ఒక్కరికి రూ.4500, పిల్లలు ఒక్కరికి రూ.3500గా నిర్ణయించినట్లు డీఎం జ్యోత్స్న తెలిపారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ tsrtcOnline.in ద్వారా కూడా ముందస్తు టికెట్ రిజర్వేషన్ చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా శబరిమల వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనగామ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు అద్దెకు ఇస్తున్నట్లు చెప్పారు. అయ్యప్ప స్వాములు బస్సులు బుక్ చేసుకుంటే ఒక గురు స్వామి, ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంటవారికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని డీఎం జ్యోత్స్న తెలిపారు. 9959226050, 9492483295, 7382852818, 7981951562లో సంప్రదించాలని ఆమె కోరారు.

# ఇంటింటా ప్రభుత్వ పథకాలు వివరించాలి

- పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి..
- రైతుబంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 6 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను బూత్



బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి

కమిటీ సభ్యులు ఇంటింటా వివరించి బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పదేళ్లలో ఆయా గ్రామాల్లో చేపట్టిన పథకాలు, లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలుసుకుని ప్రజలకు వివరించాలన్నారు. జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్ పంపించిన వ్యక్తి అని, ఆయన గెలిస్తే జనగామ నియోజకవర్గం రూపురేఖలుమారుతాయనేది ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. తన పదవుల కోసం కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాపరెడ్డి ఇప్పటి వరకు నాలుగు పార్టీలు మారాడని, అలాంటి వ్యక్తి ప్రజలకు సేవ ఏం చేస్తాడో అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు నరేందర్, యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, వీఎస్సార్ నగర్ సర్పంచ్ కోనేటి స్వామి, నాయకులు ముశిని రాజుగౌడ్, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, వినోద్, మల్లారెడ్డి, కైసర్ పాల్గొన్నారు.

**'పల్లా' గెలుపు జనగామ అభివృద్ధికి మలుపు**

జనగామ రూరల్ : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుతో జనగామ అభివృద్ధికి మలుపు అని బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ అన్నారు. సోమవారం పెంబర్తిలో గ్రామంలో మండల మహిళా విభాగం అధ్యక్షురాలు రేఖ, శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కళింగరాజు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనగామలో మరింత అభివృద్ధి జరుగాలంటే కారుగుర్తుకు ఓటేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు మేకల రామకృష్ణ, సిద్ధిపేట మనోహర్, డానియల్, కొమ్మురాజు, ఉప్పలయ్య, సంపత్, కనకయ్య, ఎల్లస్వామి, పావని, స్వప్న, గౌతమి, ప్రియాంక, మహేశ్వరి, కుమార్, సల్మాన్ నర్సింగ్, దుబ్బాక ప్రసాద్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

తరిగొప్పుల : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు పోతారం, అంకుషాపూర్, అబ్దుల్‌నాగారం, సోలిపురం, నర్సాపూర్, బొత్తలపర్రె, బొత్తగట్టునాగారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని వెంకట్‌రెడ్డి, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, సర్పంచులు అర్జుల రమాసంపత్‌రెడ్డి, దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, బెల్లం రాజు, అమిరిశెట్టి వీరేందర్, భూక్యా కమల, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, తుపాకుల సత్తయ్య, అంకం రాజారాం, తాళ్లపల్లి పోచయ్యగౌడ్, వంగ రామరాజు, భూస యాదయ్య, సాయిల్ల రాజు, బట్టు సురేందర్‌రెడ్డి, గోలి సతీశ్ గుప్తా, పోగుల అశోక్, యూత్ అధ్యక్షుడు మల్లాల సుధీర్, ఖాతా టోని, పోగుల చంద్రమౌళి, పంగ కిరణ్, నాగపురి సదానందం గౌడ్, పోగుల రాజు పాల్గొన్నారు.